## :: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (09.10.2020)

గిరిధామునిఁ గూడరే ।  -  గిరిగిట్లంద ఆడరే ।
గోవిందునిఁ గూడరే ।  -  కోలాటా లంద ఆడరే ।

గోపాలునిఁ గూడరే ।  -  గుడుగుడు గుంచా మాడరే ।
కంజాక్షునిఁ గూడరే ।  -  కన్నాముచ్చిళ్ళాడరే ।

అచ్యుతునిఁ గూడరే ।  -  అమ్మన్న లిందాడరే ।
శ్రీనివాసునిఁ గూడరే ।  -  పూని పదములు పాడరే ।
తరిగొండేశునిఁ గూడరే ।  - తిరిగి గొబ్బిళ్ళాడరే ।

\- - -